## నేడు సిఎం కేసిఆర్ ఆశీర్వాద సభ



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున పట్టణంలో నిర్వహించే ఆశీర్వా సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరవుతున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. పట్టణంలో కొనసాగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన సం దర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్‌లతో కలిసి విలేఖ రులతో మాణిక్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివాలని సూచించారు. పట్టణంలోని అల్గోల్ రోడ్డు లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఆశీర్వాద సభను విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్క రిపై ఉందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, గుండప్ప పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## సిఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున పట్టణంలోని ఆల్గోల్ రోడ్డు లో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే బిఆర్ఎస్ ఆశీర్వాద సభ ఏర్పాట్లను బుధవారం జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పరిశీలించారు. ఆశీర్వాద సభకు సిఎం కెసిఆర్ ముఖ్య అతిథిగా హాజరుతున్నందున సభ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా, వాహనాల పార్కింగ్, సభ స్థలం ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందచేశారు. ఆశీర్వాద సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు విధంగా సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సూచనలు సంబం ధీకులకు ఎస్‌పి రూపేష్ చెన్నూరి వివరించారు. కార్యక్రమంలో డిఎస్‌పి, సిఐ, ఎస్‌లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు పృథ్వీరాజ్ బీపీ

## పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్ల నియామకం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, నవంబర్22 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళి అమలులో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల మైక్రో అబ్జర్వర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషాతో కేంద్ర ఎన్నికల సంఘం మెదక్ జిల్లా నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు పృథ్వీరాజ్ బీపీతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఈ నెల 30న పోలింగ్ ఉన్నందున మెదక్ జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు, త్రాగునీరు. విద్యుత్, టాయిలెట్స్ లాంటి సదుపాయాలు, పోలింగ్ నిర్వహణ, ఈవీఎం, వీవీపాట్, పోలింగ్ ఏజెంట్ నియామకం, ఇంక్, ఫామ్-17 నిర్వహణ జాగ్రత్తగా పరిశీలించాలని అ ధికారులకు సూచించారు. సాధారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్, మాక్ పోలింగ్, ఇంటి నుంచి ఓటు వేయడం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని, ఎన్నికల ముందు, ఎన్నికల అనంతరం మైక్రో అబ్జర్వర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ రోజు చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం

**అడుగడుగునా ఘన స్వాగతం పలికిన పట్టణ ప్రజలు**



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, నవంబర్22 ప్రభాతవార్త:** పదేళ్లుగా మెదక్ పట్టణాన్ని ప్రగతి బాటలో నడిపిస్తున్నా.. ఈ ప్రాంత ఆడబిడ్డను.. ప్రజల కష్టసుఖాలు నాగు బాగా తెలుసు.. ఆపదలో అండగా నిలుస్తున్నా.. పేదల్ల చిన్న పి ల్లోడి నుండి వందేళ్ల పెద్దవాళ్ల వరకు నన్ను అకనఅని ఆప్యాయంగా పిలుస్తున్నారు.. మీ ఇంటి ఆపడుచుగా మ రోసారి నన్ను ఆదరించి గెలిపించాలని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని 9, 11, 26, 27 తదితర వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలి కారు. మహిళలు తమ ఇంటి ఆడబిడ్డగా గౌరవిస్తూ ఇళ్లలో కి తీసుకెళ్లి కుంకుమా, పసుపు అందజేశారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత పాల కుల నిర్లక్ష్యం వల్ల మెదక్ పట్టణం అభివృద్ధిలో ఎంతో వెనుకబడి పోయిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరు వాత పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరిం చారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మాతా శిశు సం రక్ష ణ ఆసుపత్రి, రైల్వే, పట్టణంలో రోడ్ల విస్తర ణ, మురుగు కాలువల నిర్మాణం తదితర పనులు చేపట్టినట్లు వివరించారు. పట్టణంలో వైద్య కళాశాల నిర్మాణ పనులకు శంకు స్థాపన చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టిన్ల చెప్పా రు. కాంగ్రెస్ వస్తే కష్టాల పాలవుతామని, రేవంత్‌రెడ్డి పంటల సాగుకు మూడు గంటల కరెంట్ చాలు అంటుండగా, మరో నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతు బంధు నిలిపివేయాలని అంటున్నారని ఆరోపించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్లు మేడి కళ్యాణి, జయశ్రీ, సుంకయ్య, సమీయో ద్దీన్, గడ్డమీద యశోద, శేఖరమ్మ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, దుర్గానరపసాద్, మధుసూదన్‌రావు, శివరామకృష్ణ, కొండ శ్రీనివాస్, జగదీశ్వర్, మధు, జుబేర్, సంగ శ్రీకాంత్, ఫాజిల్, పాపయ్య, కిరణ్, ప్రసా ద్, అరవింద్, చందు, పాషా తదితరులు పాల్గొన్నారు.



మహిళలలో మాట్లాడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

# మాయ మాటలు నమ్మి మరోసారి మోస పోకండి

**రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు**

**అక్బర్‌పేటభూంపల్లి మండల ఏర్పాటు**

**కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి మేరకే ఏర్పాటు చేశాం**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), నవంబర్ 22, ప్రభాతవార్త:** దుబ్బాక ఉప ఎన్నికల్లో జరిగిన నష్టం చాలని, అబద్దాలు నమ్మి మోసం పోయి 3 ఏండ్లు వెనుకబడి పోయామన్నారు మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు భూంపల్లి పోలీస్ స్టేషన్ నుండి రోడ్‌షోలో భాగంగా ర్యాలీగా వెళ్లి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతోనే నేను మళ్లీ బతికి మీ వద్దకు వచ్చానన్నారు. కత్తి పోటు కాదు ఓటు పోటుతో బిజెపి, కాంగ్రెస్ వాళ్ళకు బుద్ది చెప్పులాన్నారు. అనంతరం మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో జరిగిన నష్టం చాలని, అబద్దాలు నమ్మి మోసం పోయి 3ఏండ్లు వెనుకబడి పోయామన్నారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్ రావు ఏమ్ చెప్పాడంటే నేను గెలిస్తే ఎవరింటనైన పెళ్లి జరుగుతే పుస్తే మట్టెలు, పట్టు చీర పంపిస్తాన్నాడు కానీ ఏ ఒక్కరికైన పుస్తే మట్టెలు ఇచ్చాడా అన్నారు. దుబ్బాక చుట్టు రింగ్ రోడ్ తేస్తాన్నాడు, దుబ్బాకకు రైల్ తేస్తాన్నాడు, బీడీలు చేసేవారికి నేలకు 3వేల పెన్షన్ ఇస్తాన్నాడు, ప్రతి రైతుకు రెండు ఎడ్లు ఇస్తాన్నాడు ఇందులో ఏ ఒక్కటి కూడా చెయ్యలేదు. మోసపోతే గోసపడుతామన్నారు. నేను కూడ ఒక్క ఏడాది బాదపడ్డ దుబ్బాక అభివృద్దిలో వెనుకబడిపోయామని. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, బక్కి వెంకటయ్య, లింగం, శ్రీనివాస్ గౌడ్, వీలందరు నా వద్దకు వచ్చినప్పుడు అన్నా మా ప్రజలు గోస పడుతురే నువ్వు మనుసులో పెట్టుకొకే జ్వర పనులు చేయమని న దగ్గరకు వచ్చారు. సారెలే అని మన ప్రజలే కదా మన దుబ్బాకే కదా అని ఒక్కోక్క పనులు చేసుకుంటు వచ్చను, దుబ్బాకకు కొత్తబస్టాండ్, రోడ్లులు, అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని ఏర్పాటు నేనే చేశాన్నారు. నేనేమో పని చేసుడు ఎమ్మెల్యే రఘునందన్ రావు కొబ్బరి కాయలు కోట్టుడు, రిబ్బన్ కట్ చేసుడు అన్నారు. మా వాళ్ళ హైదరాబద్‌కు కొత్త ప్రభాకర్ రెడ్డి వచ్చి మా భూంపల్లి మండలం చేయమంటే కేసీఆర్ వద్దకు తీసుకువెళ్లి జీవో ఇప్పించాన్నారు. ఆ జీవోలనే రాసి ఉంది కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞాప్తి మేరకు భూంపల్లిని మండలంగా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు మన కొత్త ప్రభాకర్‌ని గెలిపించడి కేసీఆర్ ప్రవేశ పెట్టిన కొత్త పథకాలు 2వేల పెన్షన్ రూ.5వేలు చేస్తామని, రైతు బంధు ఎకరకు రూ.10వేలు ఇస్తే ఇప్పుడు ఎకరకు రూ.16వేలు ఇస్తున్నారు. సిద్దిపేట, దుబ్బాక ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్ తెచ్చామన్నారు. ఇప్పుడు మరో కొత్త పథకని ప్రవేశం పెట్టారు, అదే సౌభాగ్యలక్ష్మి పథకం ఏ ఇంటిలో 18ఏండ్లు ఉన్న ఆడ బిడ్డలకు 3వేలు ఖాతలో వేస్తాన్నారు. గ్యాస్ ధర రూ.4వందలకే ఇస్తాన్నారు. అలాగే కూడవెల్లి రామలింగేశ్వరా స్వామి దేవాలయాన్ని ఒక్క కొత్త పర్యాటక ప్రాతంగా చేస్తాన్నారు. భూంపల్లి మండలానికి మంచి మండలా కాంప్లేక్స్ కట్టిస్తాన్నారు. భూంపల్లి మండలాన్ని అన్ని రకాలుగా నేను అభివృద్ది చేస్తాన్నారు. కేసీఆర్ ఆలోచనా సంపద పెంచాలే పెదలకు పంచాలనేది లక్ష్యం. పేదల చేతుల్లో ఉన్న లావణి భూములను పట్టలుగా మారుస్తమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుదు జీడిపల్లి రవి, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, అక్బర్‌పేట గ్రామ సర్పంచ్ దర్మరం బుచ్చయ్య, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుదు మంద చంద్రసాగర్, పంజాల జ్యోతి శ్రీనివాస్ గౌడ్, గ్రామాల సర్పంచులు, గ్రామాల ఎంపి టిసిలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనులపై కాంగ్రెస్ పార్టీ చిన్నచూపు

**బీఆర్ఎస్‌తోనే గిరిజనుల అభివృద్ధి**

**మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, నవంబర్22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ గిరిజనుల పట్ల చిన్నచూపు చూస్తుందని, జనాభాకు అనుగుణంగా ప్రస్తుత ఎన్నికల్లో గిరిజనులకు టిక్కెట్లు కేటాయించలేదని మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్, మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాం గ్రెస్ పాలనలో గిరిజనులను పట్టించుకోలేదని ఆరోపిం చారు. మన ఆరాధ దైవం అయిన సేవాలాల్ మహారాజ ఉత్స వాలను జరుపలేదని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు గిరిజనులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నా యని, వారిని దగ్గరకు రానివ్వద్దని చెప్పారు. మా తండా మా రాజ్యం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని, అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలకు ప్రత్యేక పంచాయితీలుగా చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సేవాలాల్ జయంతి ఉత్స వాలను ఘనంగా జరుపుతున్నట్లు చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు, పోడు భూములకు హక్కు కల్పిం చార ని వివరించారు. గిరిజనులు అంతా ఏకతాటి పైకి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

**వర్షాకాలం వస్తే ఉసిళ్లు.. ఎన్నికలు వస్తే విజయశాంతి**

**మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మ**

వర్షాకాలం వస్తే ఉసిళ్లు ఏ విధంగా వస్తాయో ఎన్నికలు వస్తే విజయశాంతి అదేవిధంగా వస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ విజయశాంతికి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులకు ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే ఈ పదవులు వచ్చాయని, వారు మర్చిపోవద్దని అన్నారు. 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే తిరిగి కేసీఆర్ ప్రభుత్వం రావాలని, అందుకు భారీ మోజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, లంబాడి హక్కు పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వాసు నాయక్, జాతీయ కార్యక సభ్యులు కిషన్ నాయక్, రాష్ట్ర సంఘ బాధ్యులు వసంత్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, శ్రావణ్ నాయక్, సాయి నాయక్, జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, జిల్లా సంఘ బాధ్యులు రంజిత్ నాయక్, బాబా నాయక్, ప్రేమ్ నాయక్, పూల్‌సింగ్ నాయక్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత

**ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా**

## చర్యలు చేపట్టాలి : సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని సీపీ శ్వేత పోలీసు అధికారులను, సిబ్బందిని అదేశించారు. ఎన్నికల నేపథ్యంలో బుధవారం సిద్దిపేట టూ టౌన్, త్రీ టౌన్, వన్ టౌన్ పోలీసు స్టేషన్లను అమె సందర్శించి ఎన్నికల విధులు, విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు స్వచ్ఛంగా ఓటు హక్కు వినియోగించుకునేలా రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని, ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ బూత్‌లు, నార్మల్ బూత్‌లు, రూట్ మొబైల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు, నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై ఎంసిసి వాయిలేషన్ కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగే ప్రతి సంఘటనను వీడియో, ఫోటోగ్రఫీ తీయాలన్నారు. రాజకీయ నాయకుల సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారంపై నిఘా పెట్టాలన్నారు. గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సమావేశంలో ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి, సీఐలు రవికుమార్, కృష్ణరెడ్డి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పటాన్‌చెరులో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**అమీన్‌పూర్, నవంబర్22 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని ఎల్లంకి కళాశాల సమీపంలోగల ఎస్ఆర్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభ కు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారని, నియోజకవర్గ పరిధిలోని నలు మూలల నుండి లక్షా యాభై వేల మందికి పైగా కార్యకర్తలు సభకు హాజరు కాబోతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సభ ఏర్పాట్ల గురించి వివరించారు. పటాన్‌చెరు నియోజకవర్గం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఎన్నికల ప్రచార సభను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో కార్య కర్తలు, ప్రజలు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తల సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, గూడెం మహిపాల్‌రెడ్డి

# 30న జరిగే ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీనియర్ డీఈసీ నితేష్ కుమార్ వ్యాస్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శాసనసభకు ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్ సక్రమంగా నిర్వహించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డీఈసీ నితేష్ కుమార్ వ్యాస్ ఆదేశించారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డీఈసీ నితేష్‌కుమార్ వ్యాస్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలన్నారు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గం పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు విధిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవీఎం యంత్రాల పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలన్నారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజవర్గాల్లో ఓటర్ చిట్టీలు అందజేత కార్యక్రమం 70 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఇంటి వద్ద నుంచి ఓటు వేసే కార్యక్రమం గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ ఫెసిలిటీ సెంటర్లు, పోలింగ్ బూత్‌ల నిర్వహణ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ అధికారులందరితో పలుమార్లు పర్యవేక్షణ చేసి ఏర్పాట్లను త్వరగా చేయాలని అదేశించినట్లు వివరించారు. సమావేశంలో డిపిఆర్ఓ రవికుమార్, ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నిక అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

# ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్‌కుమార్ వ్యాస్**



న్నికల నిర్వహణపై సమీక్షిస్తున్న డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సతీష్‌కుమార్ వ్యాస్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 22, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈసీఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ అన్నారు. బుధవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ సన్నద్దాలపై జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ సందర్భంగా నితీష్‌కుమార్ వ్యాస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలపై వివరించారు. ఓటర్లకు ఓటరు స్లిప్‌లు 98శాతం వరకు పంపిణి చేయడం జరిగిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురనరి, ఏఓ పరమేష్, ఎన్ఐసి అధికారి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి

**చిలిపిచెడ్, నవంబర్ 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఐసీడీఎస్ డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, సీడీపీవో హేమభార్గవి, సూపర్‌వైజర్ సంతోషిమాత, ఎంపీడీవో శశిప్రభ, ఏపీఎం ప్రేమలత ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఓట్ ఐ సెట్ ఫర్ ష్యూర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో, అధికారులతో ర్యాలీగా ప్రధాన వీధులగుండా వెళ్తూ ఓటు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద ఐసీడీఎస్ డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, సీడీపీవో హేమభార్గవిలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు ఇంటి దగ్గరే ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, సీడీపీవో హేమభార్గవి, సూపర్‌వైజర్ సంతోషిమాత, ఎంపీడీవో శశిప్రభ, ఏపీఎం ప్రేమలత, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందజేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



గోషాలకు పశుగ్రాసం అందజేస్తున్న దృశ్యం

**శివ్వంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం దొంతి గ్రామలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఆధీనంలో ఉన్న గోశాలలోని గోమాతల సంరక్షణార్థం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు పశుగ్రాసం అందజేశారు. ప్రతి సంవత్సరం విధంగానే మండలంలో పనిచేస్తున్న పి.మధుసూదన్‌రావు, ఎస్.సూర్యరావులు రూ. 10 వేల విలువ చేసే పశుగ్రాసం అందజేసినట్లు గోశాల నిర్వాహకులు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం తెలిపారు. దొంతి గోశాలలో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉందని, దాతలు ముందుకు రావాలని, పశుగ్రాసాన్ని విరాళం రూపంలో అందజేయాలని శ్రీనివాస్‌గుప్త విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్, బిజెపి నేతలు, కార్యకర్తలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :



మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపిలకు చెందిన నాయకులతో పాటు పార్టీ శ్రేణులు, అనుబంధ సంస్థల నాయకులు ఆయా పార్టీలకు రాం రాం చెప్పి మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి హరీష్‌రావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతి నిత్యం పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందించే హరీష్‌రావు వెంటే తాము ఉంటామని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామాలు చేసి బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. కాగా ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రమేష్‌తో పాటు అతని అనుచరులు రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ తీర్థంపుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి మాణిక్యరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, బాబు, సామల మధు, జంగటి శ్రీనివాస్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిట్టపల్లి గణేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మహేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే బీజేవైఎం అర్బన్ మండల అధ్యక్షులు పులి ప్రవీణ్ ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

## పొన్నంను నమ్మి గీత కార్మికులు మోసపోవద్దు..



గీతకార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మగాని రాజేశంగౌడ్

**అక్కన్నపేట, నవంబరు 22, ప్రభాతవార్త :** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలో నిలిచిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాటలను నమ్మి మోసపోయి ఓటు వేయవద్దని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బొమ్మగాని రాజేశంగౌడ్ అన్నారు. అక్కన్నపేటలో గీతకార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ప్రభాకర్‌గౌడ్ హుస్నాబాద్ నుంచి తట్టాబుట్టా సర్దుకుని ఇక్కడి గౌడన్నలను దగా చేస్తాడని గ్రహించాలన్నారు. అతను పార్లమెంట్ సభ్యులుగా ఉన్న కాలంలోనే ఇక్కడి గీతకార్మికులను ఏమాత్రం పట్టించుకోని అతను ప్రస్తుతం ఇపుడు పట్టించుకుని ఉద్దరిస్తాడా అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గౌడ రాష్ట్ర సంఘం, గీత కార్మిక సంఘం మహిళా అధ్యక్షురాలు పూదరి రాజేశ్వరి, హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ మహిళా సంఘం అధ్యక్షురాలు బొమ్మగాని అనురాధ, కోహెడ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు కుమారస్వామిగౌడ్, గౌడ సంఘం కోహెడ అధ్యక్షులు పరశరాములుగౌడ్, చిగురుమామిడి గౌడ సంఘం అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్, మల్లంపల్లి సర్పంచ్ మార్క తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రహ్మణ మండల అధ్యక్షుడిగా నర్సింలు

**చౌటకూరు, నవంబరు 22, ప్రభాతవార్త:** నాయీ బ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా ఆత్మ కూర్ నర్సింలు, గౌరవ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులు చెన్నయ్య, గంగారాం, మహేష్, రమేష్, మల్లేశం, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ నర్సింలును సన్మానిస్తున్న దృశ్యం



# మధుర సీతాఫలం... ఔషధగుణాలెన్నో

నందిగామ నవంబరు21,ప్రభాతవార్త :

**చలికాలంలో విరివిగా లభించే మధుర ఫలాల్లో సీతాఫలం ఒకటి. ఇవి రుచికే కాదు ఆరోగ్యపరంగా ఔషద ఫలంగా పనిచేస్తాయని న్యూట్రీషియన్ నిపుణులు చెబుతున్నారు. వీటిని తింటే మలబద్ధకం, రక్తహీనత తదితర సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని పేర్కొంటున్నారు. సహజ సిద్ధమైన సీతాఫలాలు ఇప్పుడు మార్కెట్‌లో రియల్‌ఎస్టేట్ పుణ్యమాని అరుదైనా ఫలాలుగా మారాయి. ఉమ్మడి నందిగామ, కొత్తూరు మండలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారంతో భూములు అంతరించడంతో సీతాఫలాల చెట్లు మటుమాయమై సామాన్యులకు సీతాఫలాలు అందని ద్రాక్షగా మారాయి.**

### చిన్న పిల్లల నుండి మొదలుకొని :

చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు అందరూ ఇష్టపడే సీతాఫలాలు ఈ ఏడాది మార్కెట్‌లో చాలా తక్కువ విక్రయాలు జరుగుతున్నాయి. వ్యవసాయ పంట పొల్లాలో, అడవులు, గుట్టలు నుంచి కాసే సీతాఫలాలు వినాయక చవిత పండుగ వరకు మార్కెట్‌లోకి అమ్మకాలకు వచ్చేవి. కాని గతంకంటే ఈ ఏడాది వాటి కాత తగ్గింది. ఫలితంగా క్రమంగా సీతా ఫలాలు అంతరించిపోతున్నాయి. అందుకే సీతాఫలాలు అంతంత మాత్రం కనిపిస్తున్నాయని విక్రయదారులు తెలుపుతున్నారు.

### గుట్టలన్నీ తిరిగినా :

అడవుల్లో, కొండకోనల్లో, గుట్టలో తిరిగినా కాయలు లభించడం లేదని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీతాఫలాన్ని కస్టర్డ్ ఆపిల్, షుగర్ ఆపిల్ స్వీటు ఆపిల్, పరిఫా అనేక రకాల పేర్లతో పిలుస్తుంటా రు. పండిన సీతాఫలంలోని గుజ్జును పాలతో మిశ్రమం చేసి మిల్క్‌షే కులు, ఐస్‌క్రీములు, పుడ్డింగ్స్ మొదలైన వాటిని తయారుచేస్తున్నారు. తెలంగాణలోని కొన్ని గ్రామాలలో సగం సీతాఫలాన్ని నిప్పులో కాల్చి తింటారు.



### చిరు వ్యాపారులకు ఉపాధి

### అంతరిస్తున్న అడవులు,గుట్టలతో ఉపాధి కోల్పోతున్న గిరిజనులు

ఆయుర్వేద వైద్యులు సీతాఫలాన్ని రకరకాలవైద్యాలకు ఉపయోగిస్తున్నారు.

**సీతా ఫలంతో ఉపయోగాలు :**

- జ్వరంగా ఉండి నాలుక పిడసకట్టి ఒకటే దాహంగా ఉన్నప్పుడు సీతాఫలం గుజ్జు పాలు కలిపిన మిశ్రమాన్ని ఇస్తే దాహబాధ తగ్గిపోతుంది.
- బలహీనంగా ఉన్న పిల్లలకు సీతాఫలం గుజ్జును తేనేతో కలిపి ఇచ్చిన వాళ్లకది అధికశక్తి చేకూరడానికి ఉపకరిస్తుంది.
- తలలో చుండ్రు ఉన్నవారు ఎండిన సీతాఫలం గుజ్జులను మెత్తగా పొడి కొట్టి ప్రతి రోజు పొడిని షాంపులాగా ఉపయోగించుకుంటూ తలస్నానం చేస్తుంటే త్వరలోనే ఆ చుండ్రు హరించి పోతుంది.
- సీతాఫలం గింజలు స్త్రీలలో రుతుస్రావాన్ని కలిగిస్తాయి. కాబట్టి గర్భిణు లు ఈ పండును తినకూడదంటారు.
- సీతాఫలం ఆకుల రసం తీసి పుండుపై రాస్తే పుండ్లు తగ్గుతాయి. గజ్జి, తామర మొదలైన చర్మ వ్యాధులు కూడా తగ్గుతాయి.
- సీతాఫలం ఆకు పసరు రాయడం వలన పళ్ల చిగుర్లకు వచ్చే వ్యాధి తగ్గుతుంది. పిప్పి పన్ను (పుపళ్ల)తగ్గుతుంది.
- సీతాఫలపు గింజలు పొడిచేస్తే పట్టు, ఉన్ని బట్టలకు పురుగు పట్టదు.
- సీతాఫలపు గింజలు పొడిని కొబ్బరినూనెలో కలిపి తలకు రాస్తే పేలు నశిస్తాయి.
- బలం కలగజేస్తుంది. మాసం దాతువును పెంచుతుంది. రక్తస్రావాన్ని అరికడుతుంది. మూత్రశయ రోగాలను తగ్గించి మూత్రాన్ని జారీ చేస్తుంది. మూత్రంలో మంటను తగ్గిస్తుంది. వీరేచకారిగా పనిచేస్తుంది. ఇన్న రకాల ఔషద గుణాలున్న సీతాఫలం భుజిస్తే ఆరోగ్యం సంపూర్ణం శుభప్రథం అం దరికి శ్రేయస్కరమే అవుతుంది



అయ్యప్ప స్వామి అభిషేకం నిర్వహిస్తున్న కన్నె స్వామి సాయిరాం

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**శివ్వంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి మాలాధారణ పొందిన కన్నె స్వామి స్వగృహంలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. మహా పడిపూజలో భాగంగా 18 మెట్లను వైభవోపేతంగా అలంకరించారు. మహాగణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్పస్వామి సన్నిధానంలో పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకం నిర్వహించిన అనంతరం పూజలు హాజరైన అయ్యప్ప స్వాములు ఆలపించిన గేయాలతో 18 మెట్లను కన్నె స్వామి సాయిరాం వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నె స్వామి సాయిరాం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి స్రవంతినవీన్‌గుప్త, గురుస్వాములు కె.సత్యనారాయణగౌడ్, వజ్జ నాగేష్, ఇసుగారి అరుణ్, వజ్జ శ్రీనివాస్, నాయకులు వారాల గణేష్, కె.రవీందర్‌గౌడ్, బిచ్కుందు అంజయ్య, కమలయ్యగారి వెంకటేష్, బిజలిపురం సత్తయ్య తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, సీమంతాలు



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహిస్తున్న దృశ్యం

**చిలిపిచెడ్, నవంబర్ 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అంగన్‌వాడీ 1వ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఐసీడీఎస్ డిడబ్ల్యూవో బ్రహ్మాజీ, సీడీపీవో హేమ భార్గవి, సూపర్‌వైజర్ సంతోషిమాతలు ముఖ్యఅతిథులుగా పాల్గొని సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మీ భోజనం, పాలు, గుడ్లు లాంటి పౌష్టికాహారం అందించడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, సీడీపీవో హేమభార్గవి, సూపర్‌వైజర్ సంతోషిమాత, అంగన్వాడీ సిబ్బంది ప్రశాంతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

**కొండపాక, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఆర్ఎంపి, పిఎంపిల సమస్యలు పరిష్కరించి మీకు అండగా ఉంటానని మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం ఉదయం ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఆధ్వర్యంలో మంత్రిని ఆయన స్వగృహంలో కలిసి ఆర్ఎంపి, పిఎంపిలు ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి, పిఎంపిల సంఘం కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు లగిశెట్టి కనకయ్య మాట్లాడుతూ సీఎం కెసీఆర్ గెలుపు కోసం ఆర్ఎంపి, పిఎంపిలందరం కృషి చేస్తామని మా సంఘం పూర్తిగా మద్దుతు ప్రకటిస్తున్నమని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెర్ల భాస్కర్, కోశాధికారి సిహెచ్ నర్సింలు, సభ్యులు సుదర్శన్, దత్తాద్రి, నర్సింలు, చంద్రమౌళి, శ్రీనివాస్, కర్ణాకర్, కిరణ్ కుమార్, హైమ్మద్, సంపత్ కుమార్, ప్రవీణ్, రామక్రిష్ణ పాల్గొన్నారు.



ఏక గ్రీవ తీర్మాన పత్రాన్ని మంత్రికి అందిస్తున్న దృశ్యం



మీర్జాపూర్ గ్రామంలో దగ్ధమైన పశుగ్రాసం దృశ్యం

## ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం

**హుస్నాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** పశువుల మేత కోసం ఇక్కడ అందుబాటులో లేక వేరేచోట నుంచి కొనుగోలు చేసిన ఒక ట్రిప్పు పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మీర్జాపూర్ గ్రామానికి చెందిన రైతు మారెపల్లి ఐలయ్య ఆరు పాడి పశువులు, మూడు లేగదూడల కోసం కొనుగోలు చేసిన దిగుమతి చేసుకున్న పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధం అయింది. రైతు తీవ్రంగా నష్టపోయిన విషయంలో అధికారులు స్పందించి ప్రభుత్వానికి నివేదిక పంపించి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బైండోవర్ నిబంధనలను అతిక్రమించిన వ్యక్తికి రూ. 50 వేల జరిమానా

**హుస్నాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :**
ఎన్నికల ప్రవర్తనా నియామళికి విరుద్ధంగా అక్రమంగా మద్యం విక్రయించరాదంటూ తహసీల్ కార్యాలయంలో అక్టోబరు 13న బైండోవర్ చేసిన జక్కని సాగర్ అనే వ్యక్తి ఈ నిబంధనలను అతిక్రమించి తిరిగి మద్యం విక్రయిస్తున్న కేసులో సాగర్‌పై హుస్నాబాద్ తహసీల్దార్ రవిందర్‌రెడ్డి 50వేల రూపాయల జరిమానా లేదా ఆరునెలల జైలుశిక్షను విధిస్తూ ఆదేశాలిచ్చినట్లు సిద్దిపేట పోలీస్‌కమిషనర్ శ్వేత తెలిపారు. ఇలాంటి చర్యలకు ఎవరూ పాల్పడనా చర్యలు ఉంటాయని శ్వేత హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

**చిన్నశంకరంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:**
ప్రమాదశాత్తు కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి మదూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ నారాయణ కథనం ప్రకారం... గజగట్లపల్లి గ్రామానికి చెందిన అశోక్(30) మిత్రులతో కలిసి మంగళవారం సాయంత్రం మదూర్ శివారులో ఓ రైతు వ్యవసాయ పొలం వద్ద ఉన్న చెట్లను తొలగించడానికి వెళ్లాడు. చెట్టును యంత్రం ద్వారా తొలగిస్తుండగా ప్రమాదశాత్తు అశోక్ తలపై పడటంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఐదు సంవత్సరాల లోపు ఉన్న కొడుకు, కూతురు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త:**
మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన అశోక్ బుధవారం ప్రమాదవశాత్తు చెట్టు పడి మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మైనంపల్లి స్వచ్చంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు అంత్యక్రియ లకు 10వేల ఆర్థిక సహాయం పంపగా స్వచ్చంధ సంస్థ సభ్యులు కుటుంబ సభ్యులకు అందించారు. సభ్యులు సాయిబాబ, యాదగిరి, అస్లాం తదితరులున్నారు.

## మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కోట్‌పల్లి, నవంబరు 22, ప్రభాతవార్త;**
కోట్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం నాడు బియ్యం డిలర్ కాసాల భద్రప్ప ఆకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచు గొడ్డలి మల్లయ్య వారి కు టుంబ సభ్యులను పరామర్శించి వారి అంత్రక్రియాల కోసం రూ,3 వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నా యకులు తదితరులు ఉన్నారు.

**తెలంగాణ రాష్ట్రం - హుస్నాబాద్ శాసనసభ అభ్యర్థి దుంబాల పర్శరాములు గారిపై ఉన్న క్రిమినల్ కేసుల ప్రకటన**

గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాల అనుసారం మరియు ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు జై స్వరాజ్ పార్టీ తరుపున ఈ ప్రకటన విడుదల చేస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రం - హుస్నాబాద్ శాసనసభకు జరుగుతున్న ఎన్నికల్లో జై స్వరాజ్ పార్టీ అభ్యర్థిగా శ్రీ దుంబాల పర్శరాములు గారు పోటీ చేస్తున్నారు.

ఈయన గారిపై

సుబేదారీ పోలీస్ స్టేషన్‌లో
FIR No. 450/2022
Case Number: CC1111/2023
Sections 420 IPC క్రింద

గౌరవ III Additional Junior Civil Judge-Cum-III Addl. Judicial Magistrate of First Class, Hanumakondaలో విచారణలో ఉన్నది.

గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల అనుసారం మరియు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఈ విషయమును హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తున్నాము.

కాసాని శ్రీనివాసరావు
అధ్యక్షులు
జై స్వరాజ్ పార్టీ

**FORMAT C-1**

(for Candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases** (As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **GUDEM MAHIPAL REDDY,** H.No:6-3, RAM MANDIR ROAD, BHAGATH GALLI, PATANCHERU TOWN AND MANDAL, SANGAREDDY DISTRICT, TELANGANA-502319.

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency : **40-PATANCHERU**

**I GUDEM MAHIPAL REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

| Sl. No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | -NA- | -NA- | -NA- | -NA- |

(B)Details about cases of conviction for criminal offences

| S. No | Name of court & date(s) of Order(s) | Description of Offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | C.C.No:320/2015 Hon'ble Additional Judicial First Class Magistrate at Sangareddy Issued orders for conviction on dated:10.12.2015 | Sec.447,342,504,506 &386 IPC 447 IPC-(Trespass)-fine of Rs. 500/- in default to under simple imprisonment of one month 342IPC(wrongful confinement) simple imprisonment for a period of Six months 504 IPC (Intentional insult with intent to provoke breach of peace) simple imprisonment for a period of one year. 506 IPC(Criminal intimidation) simple imprisonment for a period of two years & 386 IPC-(Extortion by putting a person in fear of death or grievous hurt)-simple imprisonment for a period of two years and six months. | Conviction and sentence was quashed by Hon'ble High Court vide Criminal petition No.10288 of 2021 on 17.03.2022 and criminal Appeal No.156/2015 on the file of Hon'ble II Additional District & Sessions Court at Sangareddy, Appeal was closed on 13.04.2022 basing on the Hon'ble High Court of Telangana Quash orders in Criminal petition No.10288 of 2021 dated:17.03.2022. Aggrieved by the same some third party without any right or interest had filed a special leave petition (Crl) Dairy No:19907 of 2023 on the file of Hon'ble supreme Court of India and the same has been dismissed by the Hon'ble supreme Court on 31.10.2023 |

**Declaration aboutcriminalcases**

(As perthe judgmentdated 25" September, 2018, of Hon b' le Supreme Court on WP (Civil No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : KATA SRINIVAS GOUD

Name of Political party: INDIAN NATIONAL CONGRESS (Independent candidate should write "Independent" here)

Name of Election: TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY - 2023

*Name of Constituency: 40 - PATANCHERU

I Kata srinivas Goud (name of candidate), a candidate for the above mentione d election declate for public information the following datails about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No | Name of Court | Case No. and date | Status of Case | Secion (s) of Acts conserned and briel description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | JFCM SANGA REDDY | 141/2016 PS RAM-CHAND RAPURAN | PENDING | 447,427,506 of IPC TRESS PASSING |
| 2 | JFCM SANGA REDDY | 139/2016 PS RAM-CHANDRAPURAN | PENDING | 323. 504 of IPC 3(1) (r) (s) SC ST-POA ACT 2015 VOLUNTARILY CAUSING HURT |
| 3 | JFCM SANGA REDDY | 154/2017 PS RAM-CHAND R APURAN | PENDING | 408 & 420 IPC ALLEGED THAT CRIMINAL BRANCH OF TRUCT |
| 4 | PDM Court SANGAEDDY | 396/2018 PS AMEENPUR | PENDING | 188 of IPC DISOBEDIENCETOORDER DULYP ROMULGATED-BY PUBLIC SERVANT |
| 5 | Addl JFCM | 163/2018 PS BDL BHANUR | PENDING | 188 OF IPC DISOBEDIE NCE TO ORDER DULY PROMULGA TED BY PUBLIC SERVANT |
| 6 | Mobile Court, SANGAREDDY | 61/2020 PS JINNARAM | PENDING | 188 & 341 OF IPC WRONG RESTRAINT |
| 7 | Addl. JFCM SANGAREDDY | CC/3398/2021 PS RAMA CHANDRAP URAM | PENDING | 324,504,506 R/W 34 IPC VOLUNTA RILY CAUSING HURT |
| 8 | PDM SANGAR EDDY | 116/2021 PS AMEENPUR | PENDING | 448. 363. 323. 506 R/W 34 IPC VOLUNTARILY CAUSING HURT |
| 9 | Addl. JFCM SANGAREDDY | CC/705/2023 PS PATANCHERU | PENDING | 143. 149, 186 & 341 IPC JOINING UNLAWFUL ASSEMBLY |
| 10 | PDM SANGAR EDDY | 334/2022 PS AMEENPUR | PENDING | 447,427, 504,506 TRESS PASSING |
| 11 | Addl. JFCM SANGAREDDY | 373/2023 PS AMEENPUR | PENDING | 186, 188 & 341, IPC WRONG RESTRAINT |
| 12 | Addl. JFCM SANGAREDDY | 387/2023 PS AMEENPUR | PENDING | 186,188 & 341 IPC WRONG RESTRAINT |
| 13 | Addl. JFCM SANGAREDDY | CC 1041/2023 MOBILE COURT | PENDING | 186, 188 & 341. IPC WRONG RESTRAINT |

(B) Detail about cases of conviction for criminal offences

| Sl.No | Name of the Court & date (s) of order(s) | Description of offence (s) & punci shment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 4 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 5 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 6 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 7 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 8 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 9 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 10 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 11 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 12 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 13 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

